

# ఓ అమ్మ కథ

**మాచర్ల హేమ**

గడ్డకట్టించే చలిబారినుంచి ఇప్పుడిప్పుడే తేరుకుని లేలేత సూర్యకిరణాలకు కాస్త జీవం నింపుకున్నట్లుగా పచ్చదనం తొంగిచూస్తోంది. మూసుకున్న యిళ్ళ తలుపులు మెల్లగా తెరుచుకుంటున్నాయి. జనం ముఖాల్లోనూ ఒకింత ఆనందం తొణికిసలాడుతున్నది.

వింటర్ నాలుగునెలలూ పాడుపెట్టినట్లున్న ఇంగ్లండ్ గార్డెన్లన్నీ అప్పుడే నాటిన మొక్కలతో కొత్తకొత్త కళా కాంతులు పుంజుకుంటున్నాయి.

సెప్టెంబర్‌లో పాతిన బల్బ్‌ల్లోంచి అప్పుడప్పుడే పైకొస్తున్న ట్యూలిప్స్ మొక్కలను పర్యవేక్షిస్తోంది ప్రత్యూష. వెనకవే కొంగుపట్టుకుని తిరుగుతూ ఐస్‌క్రీమ్ పెట్టమని విసిగిస్తున్నాడు నాలుగేళ్ళ సునీల్. యింకా చలి పూర్తిగా తగ్గలేదు, ఐస్‌క్రీమ్ తింటే జలుబు

చేస్తుందని ఎంత వద్దన్నా పంతంపట్టిన వాడి ఏడుపును పట్టించుకోకుండా మాట్లాడకుండా వుండిపోయిన అమ్మ మీది కోపంతో ఏడ్చిఏడ్చి విసిగిపోయిన సునీల్ వున్నట్లుండి ప్రక్కనే వున్న ట్యూలిప్స్ మొక్కలన్నీ పీకేశాడు. వాడి మంకుతనానికి విపరీతమైన కోపంవచ్చి "ఐస్‌క్రీమ్ కోసం బంగారంలాంటి మొక్కల్ని పీకేస్తావురా" అంటూ ఆ చెంపా యీచెంపా వాయించేసి, ఏడుస్తున్న వాడిని దూరంగా లాక్కెళ్ళి గేటుకు కొస్త దూరంలో కూలేసి మళ్ళీ తన పనిలో నిమగ్నమైపోయిందామె.

ఓ అరగంట సేపటికిగానీ సునీల్ విషయం గుర్తురాలేదామెకి. తను కొట్టిన దెబ్బలు, ఎర్రగా కందిన వాడి బుగ్గలు, నోరంతా తెరిచి ఏడుస్తున్న వాడి రూపం గుర్తొచ్చి, ఏడ్చిఏడ్చి నిద్రగానీ పోలేదు కదా ఆ గడ్డిమీదే పడి, అనుకుని చుట్టూ చూసిన ఆమెకి ఎక్కడా కన్పించలేదు వాడు.

ఆత్రంగా సునీల్' అంటూ పిలుస్తూ గార్డెనంతా వెతికింది. యిల్లంతా వెతికినా ఎక్కడా సునీల్ జాడ కన్పించలేదు. కాలోయ్ రోడ్డుమీదికేమైనా వెళ్ళలేదు కదా! కాస్త ఐస్‌క్రీం పెడితే పోయేదానికి పెద్ద రాద్ధాంతం చేసింది తనే అనుకుని బాధపడింది నాలుగేళ్ళయినా లేని పసివాడు రోడ్డుమీదికెళ్ళితే యింకేమైనా వుందా?

కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా దుఃఖపు తెరలో కంఠం రుద్ధమైపోతుండగా 'సునీల్ నిన్నింక ఎప్పుడూ కొట్టనురా బాబూ' అంటూ రోడ్డువెంట అటూ ఇటూ పరుగెడుతూ, కన్పించిన వాళ్ళందరినీ అడుగుతూ పిచ్చిదానిలా తిరుగుతున్న ప్రత్యూషని ఎదురింట్లోంచి ఎవరో పిలిచారు చప్పట్లు చరుస్తూ.

తననేనా అనుకుంటూ మళ్ళీ చూసింది ప్రత్యూష.

చిరునవ్వుతో పిలుస్తున్న ఆ అపరిచితురాల్ని ఒక్క పరుగున చేరుకుని "డిడ్ యూ సీ మై లిటిల్ బాయ్ ఎనీ వేర్?" కళ్ళనిండా నీళ్ళతో తడబడుతూ అడుగుతూన్న ప్రత్యూషని మధ్యలోనే వారిస్తూ "యస్ హి ఈజ్ హియర్ ప్లీజ్ కమ్ ఇన్‌సైడ్" అంటూ లోనికి తీసి కెళ్ళిందామె.

ఎదురుగా కన్పించిన దృశ్యం... డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని పెద్ద గాజుగిన్నెలో ఐస్‌క్రీమ్ స్పూన్‌తో తింటూ కళ్ళు చికిలిస్తూ నోరంతా తెరిచి గెలిచినట్లుగా తనని చూసి నవ్వుతూన్న సునీల్-ఒక్కక్షణం వాడి వాలకం కోపం తెప్పించినా మరుక్షణం అంతకు రెట్టింపు వాడు దొరికాడన్న రిలీఫ్‌తో తేలిగ్గా వూపిరి తీసుకుందామె.

"క్షమించండి సునీల్ రావడం మీరు చూసే వుంటారనుకున్నాను" అంది నెలీనా ప్రశ్నార్థకంగా చూసిన ప్రత్యూషకి జవాబుగా తల వంచుకుని.

సునీల్ ఐస్ క్రీమ్ కోసం ఏడవడం ఆ తర్వాత జరిగిందంతా విండోలోంచి గమనిస్తూన్న సెలీనా మాతృహృదయం వాడి కందిపోయిన బుగ్గలు, ఏడుపు చూసి ద్రవించిపోయింది.

తను యింట్లోంచి బయటికి రావడం, రమ్మని చేతులు సాచగానే సునీల్ పరుగెత్తుకొచ్చి తన చేతుల్లో వాలిపోవడం ప్రత్యూష చూడలేదన్న విషయం తనకు తెలిసినా, తనకు చెప్పకుండా తీసుకొచ్చి తనను ఆందోళనపర్చినందుకు సెలీనాపై కోపం వచ్చినా, పైకి కన్పించనివ్వకుండా, సునీల్ ఐస్ క్రీం తినడం పూర్తికాగానే వాడిని తీసుకుని యింటికి వచ్చేసింది ప్రత్యూష.

ఎందుకో ఆ రాత్రంతా నిద్రపట్టకుండా తను సునీల్‌ను యింటికి తీసుకొచ్చే ముందు బై చెప్తూ వాడిబుగ్గపై ముద్దు పెట్టుకున్న సెలీనా చూపులే గుర్తు రాసాగాయి ప్రత్యూషకి. తప్పిపోయిన బిడ్డ ఎన్నాళ్ళకో హఠాత్తుగా దొరికి అపురూపంగా చూసుకుంటున్న చూపులవి.

రోజూ సునీల్‌ను ప్లేస్కూల్‌కు తీసికెళ్ళేప్పుడూ, వచ్చేప్పుడూ తప్పకుండా పలకరించేది సెలీనా. సునీల్‌ను ముద్దు చేస్తూ- ఒక్కోసారి తను పిలవకుండానే వచ్చి సునీల్‌తో కబుర్లుచెబుతూ ఆడుకుంటూ గంటలు గంటలు గడిపేది. తనతోపాటు పార్కులకూ, షాపులకూ తీసుకెళ్ళి రకరకాల బొమ్మలుకొనిచ్చేది. తను వారిస్తున్నా వినకుండా.

చుట్టుప్రక్కల అంతమంది పిల్లలున్నా ప్రత్యేకంగా తన బాబుపైనే సెలీనా అంత మమకారం చూపిస్తున్నందుకు గర్వంగా అన్పించినా, మనసులో ఏ మూలో కాస్త యిబ్బందిగా కూడా తోచేది.

ఆరోజు బాబు బర్త్ డే. చుట్టుప్రక్కల పిల్లలందర్నీ పిలిచి చిన్నపార్టీ అరేంజ్ చేసింది ప్రత్యూష.

సెలీనా రాకుండా పార్టీ చేసుకోనంటాడు సునీల్. తను పిల్లల్ని మాత్రమే పిల్చిందని, సెలీనాని పిలవలేదని ఎంత చెప్పినా వినకుండా "ఆంటీ లీనా" అంటూ ఒకటే ఏడుపు.

ఈ సెలీనా వీడికి తనకన్నా ఎక్కువైపోయింది. తను పిల్చినా రాకుండా ఎన్ని గంటలైనా సెలీనాతో గడపగలడు కానీ సెలీనాను చూడకుండా ఒక్క రోజైనా వుండలేడు. సెలీనా సమక్షంలో నవ్వుతూ ఆడుతూ పాడుతూ వుండే వీడు తనతో యింటికి రాగానే ప్రతిదానికీ పేచీపెడ్తూ ఏడుస్తూ వుంటాడు.

ప్రత్యూష మనసులో సన్నని అసూయ కెరటం, అంతలోనే సర్దుకుని ఛ తనేమిటిలా ఆలోచిస్తోంది. పాపం సెలీనా మరి నిజంగానే ఎంతో ఓపికగా వారితో ఆడుకుని, కథలు చెప్తూ, పాటలు పాడుతూ నవ్విస్తూ ఉంటుంది. తనకేమో ఓపిక తక్కువ.

ఆలోచిస్తూండగానే 'సునీల్' అంటూ ప్రత్యక్షమైంది పెలీనా, చేతిలో పెద్ద ప్యాకెట్‌తో. "ఆంటీ లీనా" అంటూ పరుగెత్తుకెళ్ళి ఆమె చేతుల్లో వాలిపోయాడు సునీల్.


"హాపీ బర్త్ డే" అంటూ ప్రెజెంట్ వాడి చేతుల్లో పెట్టి "బర్త్ డే కిస్" అంటూ బుగ్గపై చిన్నగా ముద్దుపెట్టి "సారీ పిలవకుండానే వచ్చాను. చిన్న సునీల్ చెప్పాడు యీ రోజు తన బర్త్‌డే అని 'బర్త్‌డే విషెస్' చెప్దామని వచ్చాను" విస్తుపోయి చూస్తూ నిలబడ్డ ప్రత్యూష కేసి తిరిగి సంజాయిషీ చెప్పుకుంటున్నట్లుగా అంది పెలీనా.

రోజురోజుకీ సునీల్, పెలీనాల మధ్య పెరిగే అనుబంధం చూస్తుంటే అసలు సునీల్ తల్లి తనా? లేక పెలీనా? అన్న అనుమానం కలిగిందామెకి.

ఒక్కొక్కసారి తను చెపితే వినకుంటే పెలీనాతో చెప్పిస్తే మారుమాట్లాడకుండా వినే సునీల్‌ను చూస్తే తల్లిగా తను వాడి ప్రేమ పొందలేకపోతున్నానా? అనే అనుమానం కలిగేది. కొన్నిసార్లు మరీ తనమీద తనకే ఎందుకో భరించరానంత జాలిగా అనిపించి భర్తతో చెప్పుకుని కన్నీళ్ళు పెట్టుకునేది. కానీ అతను మాత్రం ప్రత్యూష అర్థంలేకుండా బాధ పడ్తోందని అనుకునేవాడు.

కానీ రానురాను సునీల్ ప్రతి విషయంలో ప్రత్యూషని పెలీనాతో పోలుస్తూ 'ఆంటీ లీనా అయితే కథచెప్తూ అన్నం తినిపిస్తుంది. ఆంటీ లీనా అయితే నేనెప్పుడు అడిగితే అప్పుడు ఐస్‌క్రీమ్ పెడ్తుంది, ఆంటీ లీనా అయితే పాట పాడుతూ నిద్రపుచ్చుతుంది' అంటూ తనని రెచ్చగొడుతున్నాడు.

విసి విసి విసుగొచ్చి వాడి రెండు చెంపలూ వాయించేసి "నీకు నేనురా అమ్మను. ఆంటీ లీనా కాదు. నిన్ను నవమాసాలూ మోసి కని పెంచింది నేనురా. నాకేరా ఈ ప్రపంచంలో అందరి కన్నా నీపై ఎక్కువ ప్రేమ వుండేది" అంటూ చిన్నపిల్లవాడన్న ఆలోచనైనా లేకుండా అర్థంకాకుండా అయోమయంగా చూస్తున్న సునీతపై ఆవేశంగా జీరబోయిన దుఃఖపు గొంతుతో అరుస్తున్న ప్రత్యూషని వారిస్తూ సునీతని ఎత్తుకున్నాడు విష్ణు. అప్పుడుగానీ గుర్తురాలేదు వాడికి ఇందాక అమ్మ కొట్టిన దెబ్బలకు ఏడవాలని. డాడీని విదిలించుకుంటూ పెద్దగా ఏడుస్తూ "ఆంటీ లీనా అయితే ఇలా ఎప్పుడూ కొట్టదు. ఇంకా నాకు ముద్దుపెట్టి చాక్లెట్ యిస్తుంది. అమ్మ అయితే ఏడ్చినా ఎత్తుకోదు" అంటూ రాగం తీస్తున్న వాడిని "అలా అన కూడదు, తప్పు చూడు! నీ మాటలకు అమ్మ ఎంత బాధపడ్తుందో! అమ్మకు నువ్వంటే కొండంత ఇష్టం, ప్రేమా తెల్సా? మరి ఐస్‌క్రీమ్, చాక్లెట్లు ఎక్కువగా తింటే నీ పళ్ళన్నీ పాడయి




పోతాయి అందుకే ఇవ్వదు అమ్మ" అంటూ బుజ్జగిస్తున్న డాడీ లాలనకు అలాగే అతని ఒడిలో నిద్రపోయాడు సునీల్.

"మరీ చిన్నపిల్లలా ఏమిటిది ప్రత్యూషా! చిన్నపిల్లాడితో ఏమిటి నీ పంతం" అంటూన్న భర్తతో "ఏమో నండీ, సునీల్ నాకు దూరమైపోతున్నాడేమో అనిపిస్తోంది. అసలు ఈ ఊరి నుండి ఈ సెలీనాకు దూరంగా బాబుని తీసుకుని పారిపోవాలనిపిస్తుంది" నిట్టూరుస్తూ అంటూన్న ఆమె మనస్సు అర్థం చేసుకుంటూ మౌనంగా ఆమె తల నిమురుతూ ఉండిపోయాడు విష్ణు

ఆ మర్రోజే ప్రత్యూష మనసు తెలుసుకొన్నట్లుగానే వచ్చి తలుపు తట్టింది సెలీనా. ఎంత తలుపు తెరవద్దనుకున్నా విండోలోంచి ఆమెని చూసి 'ఆంటీ' అంటూ సంతోషంగా చప్పట్లు చరుస్తూ స్టూలు లాక్కుని ఎక్కి తలుపు లాక్ తీయడానికి ప్రయత్నిస్తూన్న సునీల్ ఎక్కడ పడిపోతాడో అనుకుంటూ అప్రయత్నంగానే వాడిని దించి తనే వెళ్ళి తలుపు తీసింది ప్రత్యూష.

ఎదురుగా వచ్చిన సునీల్ ని ఎత్తుకుని ముద్దులవర్షం కురిపిస్తూ హఠాత్తుగా వాడిని గాఢంగా హృదయానికి హత్తుకుంటూ "నేను ఊరెళుతున్నాను సునీల్. మళ్ళీ చాలా రోజులకు, నీవు చాలా పెద్దయ్యింతర్వాత నిన్ను చూడ్డానికి వస్తాను. అంతవరకూ నేనెక్కడున్నా నీకు ప్రతి బర్త్ డేకి గ్రీటింగ్స్ పంపిస్తూంటాను. మరి నాకు నవ్వుతూ వీడ్కోలు చెప్తావు కదూ!" కన్నీళ్ళతో నవ్వుతూ సెలీనా చెప్తూన్న మాటలన్నీ అర్థంగాకపోయినా ఊరెళుతున్నాననే మాట మాత్రం అర్థమయి "నేనూ వస్తాను ఆంటీ నీతో" అంటూన్న సునీల్ ని వారిస్తూ "నువ్వొస్తే ఎలా సునీల్! అక్కడ అమ్మ ఉండదు కదా మరి! నేనేమో జాబ్ చేస్తాను కాబట్టి

ఆఫీస్ కెళ్ళాలి. మరి నిన్నెవరు చూస్తారు ఇంట్లో? అందుకని నీవు యిక్కడే హాయిగా అమ్మదగ్గరే వుండాలి మళ్ళీ నేను హాలిడేస్‌లో వచ్చి నిన్ను చూసి వెళ్తుంటాను. ఏం" అంటూ సునీల్‌కి నచ్చచెప్తున్న సెలీనాని ఆమె ఏం మాట్లాడుతుందో, ఎందుకలా వేరేచోటికి వెళ్ళిపోతుందో అర్థంకాక తెల్లబోయి చూస్తున్న ప్రత్యూషకి తన చేతుల్లోని సునీల్‌నందిస్తూ వెళ్ళొస్తానని చెబుతూ, గుడ్‌బై కిస్ అంటూ సునీల్ బుగ్గపై సున్నితంగా ముద్దుపెట్టుకుని కన్నీళ్ళను దాచుకునే ప్రయత్నంలో గబగబా వెళ్ళిపోతున్న లీనానే చూస్తూ చెయ్యూపుతున్న సునీల్ బుగ్గలపై జాలువారుతున్న కన్నీటిధారల్ని వాళ్ళిద్దరి అనుబంధాన్ని ఎడబాటును సహించలేని గాఢమైన ఆప్యాయతనూ గమనించిన ప్రత్యూష కళ్ళలోనూ వన్నటి కన్నీటి తెర...

సెలీనాకోసం బెంగపడి రోజుకో ఇరవైసార్లయినా ఆంటీ లీనా ఎప్పుడొస్తుందంటూ ప్రశ్నిస్తూ ఒక్కోసారి వెక్కిళ్ళతో ఏడుస్తున్న సునీల్‌ను పార్కులకు తిప్పుతూ, కొత్త కొత్త బొమ్మలు కొనిస్తూ ఓదార్చడంతో ప్రత్యూష సతమతమైపోతూంది. హఠాత్తుగా ఎందుకలా సెలీనా వెళ్ళిపోయిందో కారణం తెలియక, తన మాటలు, ప్రవర్తన బహుశః సునీల్ ద్వారా విని తన మూలంగా వెళ్ళిపోలేదు కదా అనే చింతతోనే ప్రత్యూషకు వారం రోజులూ గడిచిపోయాయి.

ఆరోజే సునీల్‌ని ఫుల్‌టైంస్కూల్లో చేర్పి వచ్చి కాస్త తేలికగా ఊపిరిపీల్చుకుంది ప్రత్యూష. మిగతా పిల్లలతో ఆడుకుంటూనైనా సెలీనాని మర్చిపోగలుగుతాడేమో అనుకుంటూ చిందరవందరగా పడివున్న సునీల్ ఆటవస్తువులన్నీ సర్దుతూండగా వచ్చిందో రిజిష్టర్డ్ లెటర్.

అపరిచితమైన చేతివ్రాత, ఫ్రమ్ అడ్రసు చూస్తే 'సెలీనా' అని ఉంది.

తనతో అసలు యెక్కడికి, ఎందుకు వెళ్ళిపోతూందో కూడా చెప్పకుండా, అడగడానికి తనకూ టైమూ ఇవ్వకుండా వెళ్ళిపోయిన సెలీనా ప్రవర్తన వింతగా అనిపించినా ఇప్పుడీ రిజిష్టర్డ్ లెటర్ మరింత ఆశ్చర్యాన్ని, ఉత్కంఠనూ రేకెత్తిస్తూండగా కవర్ చించిందామె.

ఆ కవర్‌లోనే సునీల్‌కో కార్డు. అందంగా సునీల్‌లాగే ముద్దుగా వున్న బాబు, తెల్లని బొచ్చుకుక్కపిల్లతో ఆడుకుంటున్న చిత్రం. లోపల "డియర్ సునీల్ ఐ లవ్ యూ వెరీ వెరీ మచ్. లాట్సాఫ్ కిసెస్ అండ్ గుడ్ విషెస్ ఫ్రమ్ యువర్ ఆంటీ లీనా" అని వుంది.

ఆ కార్డ్ అలాగే పట్టుకుని చూస్తూ చాలాసేపు ఉండిపోయిందామె. ఆ వాక్యాల్లోని ప్రతి అక్షరంలో సునీల్‌పై సెలీనా ప్రేమ ప్రతిఫలిస్తూంది. ఎందుకో

సుధీర్ పెరిగినా కొడుకే అన్నట్లుగా, తను వాడిని బలవంతంగా లాక్కున్నట్లుగా అనిపించసాగింది.

మెల్లిగా వచ్చే విట్టూర్పును అపుకుంటూ చేతిలోని కాగితాలపై దృష్టి సారించింది.

"డియర్ ప్రత్యూషా,

ముందుగా మీ బాబు సుధీర్ ద్వారా ఈ సంవత్సర కాలమంతా నా కంతులేని ఆనందాన్ని అందించినందుకు, నేను మొదటిసారిగా మీతో చెప్పకుండా వాడిని తీసుకెళ్ళినా నాపై కోపం పెట్టుకోకుండా క్షమించినందుకు మీకు నా కృతజ్ఞతలు చెప్పుకోనివ్వండి-

ప్రత్యూషా! నేనిలా హఠాత్తుగా మీతో మాటమాత్రమైనా చెప్పకుండా, మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తూ, సుధీర్‌ని ఏడిపిస్తూ రావడానికి కారణం—నాకీ ఛాన్స్ వస్తుందో రాదో తెలీక కొంత, ముందు మందే బాబుని ఏడిపించడం దేనికని కొంత.

నా గురించి క్లుప్తంగా చెప్పాలని ఉంది. బహుశః ఈ ప్రపంచంలో మీ రొక్కరే నన్నర్థంచేసుకుని, నా అభ్యర్థన కాదనరనే నమ్మకమే ఇన్నాళ్ళూ ఎవరికీ చెప్పని ఈ విషయం మీకీ లేఖ ద్వారా తెలియపర్చేట్లుగా చేస్తుంది.

ఏ అమ్మ కడుపునో అన్‌వాంటెడ్ చైల్డ్‌గా పుట్టి, ఏ పొదల్లోనో పారవేయబడి, మరో మనసున్న అమ్మ చేతికి దొరికి అల్లారుముద్దుగా పెరిగి పెద్దయి ఓ స్వార్థపరుడికి తెలియక మనసిచ్చి భార్యనయ్యాను.

పెళ్ళయిన కొత్త రోజుల్లో అతడే దైవంగా, అతడు చెప్పినమాట బైబిల్ వాక్యంలా పాటించే నాకు ఓరోజు పేపర్లో ఓ అడ్వర్టయిజ్‌మెంటు చూపించాడు. పది హేనేళ్ళుగా పెళ్ళయి పిల్లలులేని ఓ దంపతులకు ఎవరైనా "సరోగేటెడ్ మదర్" కావాలని అంటే ఎవరైనా తల్లికడుపు వాళ్ళ బిడ్డకోసం అద్దెకివ్వాలని

జిమ్ ఆ అడ్వర్టయిజ్‌మెంట్ నాకెందుకు చూపించాడో మరుక్షణంలోనే అర్థమై ఆశ్చర్యంతో నోటమాట రాక అవాక్కయిపోయాను. నా ఆశ్చర్యం గమనించిన జిమ్ నన్ను మరింత ఆశ్చర్యపరచాలనో, ప్రలోభపెట్టాలనో "ఒక్క తొమ్మిది నెలలు! అంతేకదా తొమ్మిది నెల్లో ఎంతడబ్బో చూడు ఎనిమిదివేల పౌండ్లు. మనం ఎంత సేవచేసినా అంత డబ్బు తొమ్మిది నెల్లో సంపాదించగలమా!" అంటూ ఉత్సాహంగా చెప్పసాగాడు ఎందుకో మొదటిసారిగా అతడిపై అంతులేని కోపం ఉప్పెనలా పొంగింది. అయినా మెల్లగానే చెప్పాను. నాకు అలాంటివి ఇష్టముండవనీ, సరాగనీ అద్దైనా డబ్బుకోసం అసలు చేయనని.

"నీ విప్పుడిలా మొండికేస్తే ఎలా? నీవు ఒప్పుకుంటావనే నమ్మకంతో

వాళ్ళను రేపు వచ్చి మాట్లాడమని చెప్పాను" కొంత కఠినంగా అంటున్న అతడి మాటలు, కనీసం మాట మాత్రమయినా ముందుగా నన్నడగకుండా వాళ్ళకి మాట యిచ్చిన అతడు డబ్బు కోసం నన్నెలా ఉపయోగించుకుంటున్నాడనే ఆలోచన, నాలో మొదటిసారిగా అతడిపై అసహ్యంలాంటి భావమేదో కలిగించింది.

నన్ను నేను కంట్రోల్ చేసుకుంటూనే చెప్పాను. ఇప్పటికైనా మించిపోయింది లేదు నే వొప్పుకోలేదని వాళ్ళకు ఫోన్ చేసి చెప్పమని. కానీ జిమ్ నా మాటలకు కోపంగా చిందులు తొక్కుతూ సరోగసీకి వొప్పుకుంటే కానీ యింటికి రానంటూ వెళ్ళిపోయాడు.

ఆ రోజంతా యింటికి రాలేదు జిమ్. మరునాడు ఉదయాన్నే కాలింగ్ బెల్ శబ్దానికి జిమ్ కాబోలనుకుంటూ తలుపు తీసిన నాకు ఎదురుగా యిద్దరు అపరిచితులు. క్షణంలోనే నా మనసు పసికట్టగలిగింది వాళ్ళెవరో.


వచ్చినవాళ్ళను గుమ్మంలోంచే వెళ్ళగొట్టలేక లోనికి రమ్మన్నాను. రాగానే ఆమె నా రెండుచేతులూ పట్టుకుని ప్రాధేయపడసాగింది.

"జిమ్ చెప్పాడు నీవు ఒప్పుకోలేదని కానీ మాకోసం పిల్లలకోసం పదిహేనేళ్ళుగా పరితపించే మాకు ఏ దేవుడూ ఇవ్వలేని వరం నీవు యిస్తావనే నమ్మకంతో నిన్ను ప్రార్థించాలని వచ్చాము. అంతులేని సంపద వుంది మాకు. మీరెంత కోరితే అంత మా సర్వస్వమైనా ధారబోస్తాము డబ్బుకోసం కాకపోయినా ఈ నిర్భాగ్యులపై జాలితోనైనా ఒప్పుకోమని కోరుతున్నాం." అంటూ పది పార్లయినా మిస్‌కారేజ్ అయి ఇక తన గర్భంలో శిశువు నిలవదని డాక్టర్లు చెప్పగానే పిల్లలులేని తన జీవితం వ్యర్థమని తలచిన జీల్ గుండె చెరువయి ఆత్మహత్య చేసుకోబోతే ఆమెని రక్షించిన డాక్టరే ఆమెకి సలహా ఇచ్చాడట.

అందుకే తమ శిశువుని సెలీనా గర్భంలో తొమ్మిదినెలలూ రక్షణ ఇచ్చి దాచుకుంటే జీవితాంతం తమ యిలవేల్పుగా కొల్చుకుంటామనే వారి తపన, ఆరాటం. అర్థంచేసుకున్న సెలీనా మనసు క్రమంగా కరిగిపోసాగింది.

కన్నీళ్ళతో బిడ్డకోసం పరితపిస్తూ తన రెండుచేతులూ పట్టుకుని అభ్యర్థిస్తూన్న జీల్‌ను చూస్తూంటే తల్లెవరో తెలిని తనను, పొదల్లో స్పృహ కోల్పోయి ఇంకా పేపట్లో ప్రాణాలు విడిచే రోజుల పసికందునయిన తనను కాపాడి అపురూపంగా పెంచి తనవో వ్యక్తిగా తీర్చిదిద్ది అమూల్యమయిన జీవితాన్ని ప్రసాదించిన మాతృమూర్తి రూపం కళ్ళెదుట నిల్చినట్లయింది సెలీనాకి.

మొగ్గలోనే రాలిపోయె శిశువుని తన గర్భంలో కేవలం తొమ్మిది నెలలు




మాత్రమే కాపాడగలిగితే ఈ తల్లి ఎడారిగుండెల్లో తొలకరిజల్లు కురవదూ! ఆవేదన నిండిన ఆ కళ్ళల్లో ఆనందం వెల్లివిరియదూ! ఈమె బుగ్గలపై జాలువారుతున్న ఈ కన్నీరే పన్నీరై ఆనంద బాష్పాలుగా తళుకులీనదూ! అంతకన్నా తన జీవితంలో చేయగల్గే మంచిపని మరోటేముంది? ఆలోచిస్తూ నిలబడి పోయిన పెలీనా పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి.

మరో మూడు నెలల్లో జిల్, విక్రమ్ దంపతుల 'ఎంబ్రియో' పెలీనా గర్భంలో ప్రవేశపెట్టారు డాక్టర్లు.

ఆ తొమ్మిదినెలలూ జిల్ పెలీనా తోడా వుండి అన్ని సపర్యలూ చేసి ఆదరించింది.

ఒక్క పైసా కూడా తీసుకోడానికి ఒప్పుకోని పెలీనాపై కోపంతో డైవర్స్ ఇచ్చి వెళ్ళిపోయాడు జిమ్

అతని చర్యకు ఏమాత్రం బాధపడలేదు పెలీనా

తన గర్భంలో శిశువు పెరుగుతూన్న ఆ తొమ్మిదినెలలూ ఆ శిశువుపై మమత పెంచుకోకుండా వుండడానికి ప్రతిక్షణం ఆ బిడ్డ జిల్ దంపతులందేనని గుర్తుంచుకునేది. ఒక్కసారి కూడా ఆ శిశువు తనదనే భావం రానీకుండా జాగ్రత్తపడేది.

తొమ్మిదినెలలూ సురక్షితంగా గడిచి పెలీనాకు ఎక్కువ కష్టం కల్గించకుండా పుట్టాడు బాబు

జిల్, విక్రమ్ దంపతుల ఆనందానికి అవధులు లేవు. తమకు అమూల్యమైన, అపురూపమైన కానుక ఇచ్చినందుకు పెలీనాకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో, ఎలా ఋణం తీర్చుకోవాలో తెలీడం లేదంటూ కన్నీళ్ళు పెట్టుకున్నారు జిల్, విక్రమ్ దంపతు లిద్దరూ.

అమెరికన్ జిల్ పోలికలు ఇండియన్ విక్రమ్ పోలికలు కలిగలిపి విక్రమ్ రంగులో ముద్దుగా వున్న బాబును చూడ

గానే ఒక్కక్షణం చలించింది సెలీనాలోని మాతృహృదయం.

తనకేమీ సంబంధం లేకపోయినా అన్నాళ్ళూ తన కడుపులో పెంచిన ప్రేమ బాబుకోసం ఆక్రోశించింది. అయినా మనసును దిటవుచేసుకుని, తనకు తనే సర్దిచెప్పుకుని నర్స్ తీసుకొచ్చి ఎత్తుకో మని తనకిస్తున్న బాబుని వాళ్ళమ్మకే ఇవ్వమని జిల్ ను చూపించింది.

వాడిని మరోసారి చూస్తే ఎత్తుకోకుండా వుండలేనేమోనన్నట్లుగా, ఎత్తుకుంటే యిక వదలలేనేమో నన్నట్లుగా కనీసం ఒక్కసారైనా తాకనైనా తాకకుండా, మరొక్కసారైనా చూడకుండా, సంవత్సరకాలపు బాంధవ్యంతో తన ఆరోగ్యంకోసం ఆరాటపడే జిల్ కు తన గురించేం దిగులుపడొద్దని నచ్చచెబుతూ మరునాడే బాబుతోసహా అమెరికా పంపించింది వాళ్ళను.

ఒంటరిగా మిగిలిపోయిన సెలీనా మనసు నిండా మిగిలింది శూన్యం మాత్రమే.

ఎంత కాదనుకున్నా ఆనాటి బాబు చిన్నారిరూపం, నల్లని జుట్టు, నుదురుపై అదుకునే గుండ్రని ముఖం, మూసుకున్న చిన్ని పిడికిళ్ళు, కళ్ళల్లో మెదుల్తూ, ఆకలేసిందేమో పెద్దగా నోరంతా తెరిచి ఏడుస్తూ, జిల్ పాలసీసా నోట్లో పెట్టగానే ఆత్రంగా పాలు త్రాగుతూన్న చిరు సవ్వడి చెవుల్లో ప్రతిధ్వనిస్తూ అతడి కోసం నన్ను అవేశపర్చాయి ఆక్రోశింప చేశాయి.

ప్రత్యూషా! మీ బాబు సునీల్ ను చూడగానే ఎందుకో నా బాబు రూపమే గుర్తొచ్చేది అదేరంగు, అలాగే ముఖంపై చిందరవందరగా పారాడే నల్లని ఒత్తైన జుట్టు బహుశః ఇప్పుడు నా బాబు దాదాపు సునీల్ వయసే వుంటుంది

అందుకే ప్రత్యూషా! సునీల్ ను చూడగానే నా మనసులో యిన్నాళ్ళూ అణగారిన మమత, ప్రేమ వెల్లువెత్తాయి. వాడిని చూసేకొలదీ అపుకున్నా ఆగని ఏదో ప్రేమతరంగం—మీకు చెప్పకుండా ఆరోజు మా యింటికి తీసుకెళ్ళేలా చేశాయి. తర్వాత పిచ్చిగా కన్నీళ్ళతో బాబుని వెతికే మిమ్మల్ని చూసింతర్వాత గానీ తెలిసిరాలేదు నా తప్పు. మిమ్మల్ని అలా కంగారుపెట్టి బాధ కలిగించినందుకు తర్వాత ఎన్నిసార్లో పశ్చాత్తాపపడ్డాను.

ఆ తర్వాత మిమ్మల్ని అడుగనైనా అడగకుండా మీ ఇంటికే వచ్చి బాబుతో ఆడుకునేదాన్ని. చిత్రంగా సునీల్ కూడా నాపై అనురాగం పెంచుకోసాగాడు. వాడి సమక్షంలో నా ఆనందానికీ, ఉత్సాహానికీ అవధులే ఉండేవి కావు అలాంటప్పుడు నేనెలా ప్రవర్తిస్తున్నానో నాకే తెలిసేదికాదు.

కానీ ఒక్కోసారి మీ కళ్ళలో మీరు బాబుకోసం పడే తపన, మా యిద్దరి అనుబంధం ఇంకా పెరిగితే బాబు మీకు

దూరమవుతాడేమోననే బాధ గమనించక పోలేదు నేను.

అందుకే ఎన్నోసార్లు అనుకునేదాన్ని బాబుకి, మీకూ దూరంగా వెళ్ళాలని. కానీ క్షణక్షణమూ బాబుతోటి అను బంధం, అతణ్ణి విడిచి వుండలేని బల హీనత పెరిగిపోసాగాయి నాలో. వాడికి దూరంగా వెళ్ళి ఎలా బ్రతకగలననే భయం, మళ్ళీ నా మనసులో ఆవరించే శూన్యానికి ఎలా తట్టుకోగలననే భీతి ఇన్నాళ్ళూ నన్ను వెళ్ళనివ్వలేదు.

కానీ, ప్రత్యూషా, రోజురోజుకీ బాబుకోసం మీరు పడే తపన, ఆరాటం నాకు అర్థంకాసాగాయి. అదీగాక వాడికి నాపై పెరిగే అనురాగం చూస్తుంటే ఒక విధంగా భయం వేసేది మీకు వాడిని దూరంచేస్తున్నానా? అనే అను మానం...ఇవన్నీ నన్నిలా దూరంగా మమతానుబంధాలు తెంచుకుని వచ్చేలా చేశాయి.

ఒక తల్లికి బిడ్డనిచ్చి ఆనందింప చేశానని పొంగిపోయాను. కానీ మరో తల్లి నుండి బిడ్డను దూరంచేసి పాపం చుట్టుకోలేను.

ప్రత్యూషా, ఎలాగో మనసు రాయి చేసుకుని ఇలా వచ్చేశాను. కానీ మళ్ళీ సునీల్‌ని చూస్తే ఇలా తెంచుకుని వచ్చేసే శక్తి ఇక నాకుండదేమో!

బాబుకి ఒక 'పెన్‌ఫ్రెండ్'గా చిన్నప్పటి 'ఆంటీ లినా'గా వుండిపోవాలనేదే నా కోరిక.

సునీల్ నేనంటే అమిత ప్రేమాభిమానాలు కురిపించిన ఆ కొద్దిరోజులూ నా జీవితంలో మరువురాని మధురక్షణాలుగా మిగిలిపోయాయి.

వాడి తీయని జ్ఞాపకాలతో, వాడి ఉత్తరాలతో జీవితాంతం గడపాలనే చిరుకోరికే మీకీ లేఖ రాయిస్తుంది.

నా బాబులకు సునీల్‌తో జవాబులు రాయిస్తారనే ఆశతో, మీరు కాదనరనే నమ్మకంతో-

బాబు ఆంటీ-లీనా."

ప్రత్యూష కళ్ళకు చివరి వాక్యాలు అల్లుకుపోయినట్లుగా అస్పష్టంగా కనిపింప చేస్తూ అడ్డుపడింది. సన్నని కన్నీటి తెర. ఆ తెరపై 'అమ్మ' అనే పదానికి సజీవప్రతీకగా నవ్వుతూ బాబుకోసం చేతులుచాస్తున్న మెలీనా.